# శరణాగతి – శ్రీ మహా గణపతి

**ప్రార్ధన శ్లోకం:- 1. "ఓం వందే నిరంతర సమస్త కళా కలాపం సంపత్కరం, భవహరం గిరిజా కుమారం| లంబోదరం గజముఖం ప్రణవ స్వరూపం లక్ష్మీ గణేశం, అఖిల ఆశ్రిత కల్ప భుజం"|**

**2. ఓం సంసార సాగరే ఘోరే పతితం సద్గతి వర్జితం దీన బంధో దయా సింధో మాం ఉద్దర శ్రీ మహా గణాధిపా.**

---

**కలియుగం సంకట ప్రదమైనది. సంకటాలన్నీ కట్ట గట్టుకుని మనిషి ముందుకు వచ్చి, ఎదురు నిలచి సవాలు చేస్తాయి. ఒక వంక ఆర్ధిక భారం, వ్యాధులు, నష్టాలు, కష్టాలు, వివాహాలు, విభేదాలు, శత్రుత్వాలు, వివాదాలు, కుటుంబ ద్వేషాలు, మిత్ర భేదాలు, మరో వంక గ్రహముల పీడలు, ఇవి గాక జన్మాంతర కర్మల భారాలు, వాని పాప పుణ్యాల ఫలితాలు. ఇలాగ ఎన్నో ఎదుర్కోనవలసిన వారు మాత్రం "మానవులు" ఒక్కరే. పైన చెప్పుకున్న వన్నీ ఎదిరించి నిలువగలిగిన సులభమైన ఉపాయమే కలియుగంలో శ్రీ గణేశ ఆరాధన. అందుకే "కలే చండీ వినాయకే"**

సంకటాలను హరించి, ఊరట నిచ్చే, "శ్రీ సంకటహర గణపతి వ్రతం ఎంతో అమూల్యమైనది; అనన్యమైనది; మరియు సంపత్కరమైనది. సంకటాలను తొలగించుకొని, సుఖంగా, సర్వ శుభాలతో, సంసార యాత్ర సాగించుటకు, కలియుగంలో గణపతి, శ్రీ చండీ హోమములు, మాత్రమే, త్వరగా అనుగ్రహించే దైవాలుగా వేద శాస్త్రాలు తెలియచేయుచున్నవి.

శ్రీ శార్వరి నామ సంవత్సరము భాద్ర పద మాసము శుక్ల పక్షం, 22 వ తేది శనివారం ఆగష్టు, నుండి సెప్టెంబరు 2 వ తేది వరకు శ్రీ గణేశ "నవరాత్రులు" శ్రీ పెనుశిల క్షేత్రం, శ్రీ మణి ద్వీప మహా సంస్థానంలో, శ్రీ గణేశ నవరాత్రులు మహా వైభవోపేతముగా జరుగబోవుచున్నది. శ్రీ మణి ద్వీపం లో గత 24 సం|| శ్రీ గణేశునికి ప్రతి సంవత్సరము లక్ష మోదుక హోమములు జరుగుచున్నవి. ఇది 25 వ సం||. ఈ సం|| ప్రత్యేకంగా, శ్రీ మహా గణేశునికి **"శరణాగతి – శ్రీ మహా గణపతి"** అన్న కార్యక్రమము జరుగబోవుచున్నది. ఆగుస్ట్ 22 నుండి – సెప్టెంబర్, 2 వ తేది పూర్ణిమ వరకు, 10 రోజులు వేదం లోని విధి విధానాల ననుసరించి, మిక్కిలి శాస్త్రోక్తముగా, ఈ సం|| తప్పక శ్రీ గణేశ నవరాత్రి ఉత్సవములు చెయ్యవలసి ఉన్నది.

<u>శ్రీ గణేశుని జన్మము:</u> ఒకసారి పార్వతి దేవి, పరమేశ్వరుని వీక్షించి, మృదు మధుర మందహాసము చేసింది. స్వామి వారు ఆ మధుర దరహాసం చూచి, తామూ

మందహాసం చేశారట. వీరు ఇరువురు చేస్తున్న మందహాసములలో వెలుగు ఉద్భవించినది; ఆ వెలుగులు రెండూ కలిసాయి. ఒక్క వెలుగైనది. ఈ వెలుగు అద్భుత అరుణరాగరంజిత బంగారపు దగదద్దాయ మాన కాంతులు వెదజల్లినది.ఆ తేజము నుండి అపురూప సౌందర్యంతో, బంగారు కాంతితో మెరిసిపోయే ఒక అందాల బాలుడు ఉద్భవించాడు. అతడే మన గణపతి. వీరి మందహాస తేజము నుండి ఉద్భవించిన ఆ బాలుని వదనం నిండా ఉజ్వల మందహాసమే! ఈ బాల గణపతి బహు సుందర రూపుడు. ఇతని నవ్వు జగత్తుకు, పరమానంద భాసమైన శక్తినీ అపూర్వ తేజస్సును ప్రసాదించునది. ఇదీ శ్రీ గణేశ జనన వృత్తాంతము.

భాద్ర పద శుద్ధ చవితి, శ్రీ గణేశుని జన్మ దినము. ఈ మాసంలో పూర్ణిమ నాడు, పూర్వా భాద్ర నక్షత్రం ఉదయిస్తుంది. కనుకే ఈ మాసానికి, భాద్ర పదమాసమని పేరు వచ్చింది. శ్రీ మహా విష్ణు అవతారాలలో, ఒకటైన వామన అవతారం ఈ భూమికి అరుదెంచినది ఈ భాద్ర పద మాసం లోనే. ఊరూ, వాడా, సంబరాలు జరుపుకొనే 40 దినముల గణేశ మండల పూజలు జరుపుతూ ఈ మాసమంతా, దేశమంతా ఎక్కడ చూచినా, వీధి, వీధికి శ్రీ గణేశుని స్తాపించి పూజిస్తుంటారు.

## శ్రీ గణేశ నవరాత్రులలో – 10 రోజులు వ్రతము:

1. మొదటి రోజు – **శ్రీ బాల గణపతి**:- పార్వతి ఒడిలో ఆడుకునే వాడు, ఈశ్వరుని వీపుపైన అధిరోహించి, ఊయల ఊగే వాడు, శ్రీ బాల గణపతి. మొదటి రోజు, నవ ధాన్యాలు, 9 గంటలు గోవు పాలలో నానబెట్టి, నవగ్రహ వృక్షాల సమిధలతో కలసి, 9 గ్రహాల నుండి, ప్రసరించే కాంతి నుండి, పాజిటివ్ ఆరాని ఆకర్షిస్తుంది. ఈ హోమంలో చేసే సంకల్పము ఈ బాల గణపతి పూజలో "ప్రతి రోజు హోమములో 1000 గణేశునికి ప్రియమైన మోదుకలు, మరియు ఏ రోజు ఏ హోమమునకు ఆ విధమైన సమిధలు, హవిస్సులు ప్రత్యేక మైనవి. స్వచ్ఛమైన ఆవు నేయి తో కలిపి హోమము చేయుట వలన ఎన్నో ఉపద్రవములు, నవగ్రహములు ఇచ్చే, అనేక దోషముల నుండి పరిహారము కలిగి, గొప్ప రక్షణ కలుగును. మొదటి రోజు 1. శ్రీ బాల గణపతి పూజ 2. పై హోమాలు 3. శ్రీ గణపతికి ప్రతి రోజూ పంచామృతాభిషేకములు మిక్కిలి ప్రత్యేకముగా జరగబోవుచున్నది. 2 వ రోజు వేకువ జామున శ్రీ గణేశ పంచామృతాభిషేకము, దూర్వా యుగ్మములతో, బిల్వ పత్రములు, జసుంతీ పుష్పాలతో పూజలు జరుగును.
   1. 5.గం|| - 6 గం|| అభిషేకం ప్రతి రోజూ పంచామృతాలతో
   2. 6 గం|| - 7.30 గం|| ప్రత్యేక 1. పుష్పాలంకరణ 2. పుష్పార్చన 3. హారతి 4. నైవేద్య సమర్పణ

3. 9.గం|| - 1.గం|| హోమము ప్రతిరోజు 10 రోజులు జరుగును.

మరల సాయం సంధ్య ప్రదోష పూజ, నైవేద్యం, మహా మంగళ ప్రత్యేక హారతులు జరుగును. ఇలాగే ప్రతి రొజు జరుగును.

2. వ దినము. **శ్రీ భక్త గణపతి**: పూజా దినము.

భక్తులంటే పంచ ప్రాణాల తో ప్రేమించు వాడు శ్రీ మహా భక్త గణపతి. ఈ దినము ప్రత్యేకత ఏమనగా, 4 వ కాల సర్ప దోషం సమయం కనుక, పూర్ణ ఆయుష్ కోసం, "శాంతి" హోమం, ఈ ఆయుష్ శాంతి హోమము వలన, యాక్సిడెంటల్ అన్ టైం డెత్ నుంచి తప్పించుకొనవచ్చును. all most 27 నక్షత్రాల వారికి, ఈ హోమము చాలా మేలు చేస్తుంది. ఈ దినం 1001 మోదుగలతో శ్రీ గణేశ హోమం మరియు 1001 దూర్వాయుగ్మాలతో శ్రీ గణేశ హోమము వలన, ముఖంలో బ్రహ్మ తేజస్సు పెరిగి, తరిగి పోయున్న ఆయువును శ్రీ గణేశుని అనుగ్రహంతో ఆయువు extention జరుగుతుంది.

3 వ దినము- ఉదయం ప్రతి రొజు, వేకువనే శ్రీ గణేశ పంచామ్రుతాభిషేకము, దూర్వాయుగ్మాల పూజ, బిల్వ పత్రములు, పుష్పములతో, శాస్త్రోక్తరీతిని పూజలు ప్రతి రొజు జరుగును. అలాగే, అర్చకులు, నైవేద్యాలు యధావిధిగా జరుగును. 9 గం|| నుండి – 1 గం|| వరకు జరిగే గణపతి హోమం.

3. 3 వ దినము గణపతి- **శ్రీ శక్తి గణపతి హోమము.** జన్మించిన జన్మ నక్షత్రము తగినంత బలము ఇవ్వజాలనపుడు ఈ శక్తి గణపతి హోమము చేస్తారు. దీని వలన జన్మ నక్షత్రమునకు నక్షత్ర బలము చేకూరును. 1001 మోదుకలతో ప్రతి రోజు గణపతి హోమము జరుగును.నక్షత్ర బలం కోసం, ప్రత్యేకంగా, దర్భ గడ్డితో మరియు దూర్వా యుగ్మాలు 1001 తో హోమము జరుగును. దీని వలన ఎంత బలహీనంగా ఉన్న నక్షత్రముల వారికైనా, శ్రీ గణేశుడు నక్షత్ర గణములకు అధిపతి కనుక, బలశక్తులను ప్రసాదించును. ఈ నక్షత్ర హోమము, అన్ని నక్షత్రముల వారికీ చేసుకోవలసినదే! దీని వలన జన్మ నక్షత్రములో బలం కలిగి, వారు జన్మించిన జన్మ నక్షత్రం వారికీ తేజస్సును, విజయమును, బలము తేజో శక్తులను ప్రసాదించును.

ఇలాగ ప్రతి రోజు, మరలా, సాయంకాల ప్రదోష పూజ, “విశేష” పూజలు జరుగును. పిమ్మట నక్షత్ర నైవేద్య నివేదన, మహా మంగళ హారతి జరుగును.

4. 4 వ దినము. **శ్రీ సంకష్ట హర గణపతి:** ప్రతి రోజు వలె, ఉదయం, సాయంకాలం, వేశేష అభిషేకాలు, అలంకారాలు, విశేష ప్రదోష సాయంకాల అర్చనలు, నైవేద్యాలు నివేదన మరియు అద్భుత హారతుల సేవలు జరుగును. ఇందులో పాల్గొన్న వారికి, ప్రతి సారీ పూజ జరుగునపుడు ఒక్క

దినంలో, 4 సార్లు|| సంకల్పము వారి పేరు మీద జరుగును. జీవితములో ఎదుర్కొంటున్న కష్టాలు, అనేక సమస్యలు, అనారోగ్యాల విమోచనం కొరుతూ, శ్రీ సంకష్ట హర గణపతికి, భక్తులకు విమోచనం ప్రసాదించమని కొరుతూ హోమం జరుగుతుంది. ఈ హోమము 1001 షుగర్ కేన్ (చెరకు) ముక్కలతో హోమం జరుగుతుంది. మరియు 1001మోదుకలతో అతి పెద్ద హోమం మహా సంకష్ట హర గణపతి సంకల్పం స్పెషల్ గ చేస్తారు. ఇందులో అనేక సార్లు, మా కష్టాలు కరిగించమని కొరుతూ, పదే పదే ప్రార్దిచటం జరుగుతుంది. చెరుకు ముక్కలు సమర్పించుట వలన జీవితాన్ని, శ్రీ సంకష్ట హర గణేశుడు చెరకు రసం వలె మిక్కిలి మాధుర్యంతో, నింపి వేయాలని పదే పదే ప్రార్ధించటం ఉంటుంది. ఇది చాలా అద్భుతమైన రీతిలో సాగునట్టి హోమము.

5. శ్రీ విద్యా గణపతి పూజ – హోమము – 5 వ దినము

సకల విద్యలు – గణపతి నుండి పొందవలసిందే. అందుకే, నాట్య కళాకారులకు, గాయకులకు, చిత్రకళాకారులకు, సంగీత వాద్య నిపుణులకు, కవులు, గ్రంధ రచనలు చేసేవారికి, రీసెర్చ్ చేయు వారికి, విద్యార్ధులందరికీ ఈ విద్యా గణపతి వ్రతము ఉదయం అభిషేకము, మద్యాహ్న హోమము, రాత్రి జరిగే ప్రదోష సంధ్య పూజ, అద్భుత హారతుల సేవలు చాలా ఉత్తమోత్తమ ఫలితాలు ప్రసాదించును. అంతేగాక, ఈ దినము జరిగే

హోమము పరమ శక్తివంతమైనది. బాగా పండిన బిల్వ ఫలాలు సేకరించి, వాని గుజ్జు తీసి, అందులో స్వచ్ఛమైన ఆవు నేయి, అంత ప్రమాణములో, అతి పాతదైన తేనే కలిపి దానితో హోమము చేయబడుతుంది. హోమ సమయములో వచ్చే సుగంధం వర్ణనాతీతము. ఈ హోమము వలన, సంకల్పము చేసుకున్న వారికి అపారమైన మేధో శక్తి, శ్రేష్టమైన బుద్ది శక్తి, జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, చిత్త శుద్ధి, పాజిటివ్ థింకింగ్ పవర్, ఇవన్నియు సిద్ధించును. బిల్వ ఫలాలు అంత సులభముగా లభ్యం కావు. ఇది చాలా rare గ జరిగే హోమము.సంవత్సరంలో ఒక్క సారి మాత్రమే చేయుటకు వీలు కలిగినది. శ్రీ విద్యా గణపతి పరిపూర్ణ కృప ప్రసాదించును.

6. **శ్రీ ఋణ విమోచన గణపతి హోమము** – 6 వ దినము:

ఋణం అంటే కేవలం ధనం "లోను" అని అర్థం కాదు. జీవితంలో మానవులు, ఎందరికో, ఎన్నో రీతుల ఋణ పడుతుంటారు. పడి ఉంటారు కూడా. ఋషులు ఎంతో జ్ఞానం ఇచ్చారు. ఋషులకు ఋణ పడ్డాము. భూమి దేవి ఎంతో ఇబ్బంది, శ్రీ భూమి దేవికి ఋణపడి ఉన్నారు మానవులు. తల్లిదండ్రులకు, తమ గృహంలో పెద్ద వయస్సులో వారికి, వేద మాతకు ఇలాగ ఎందరికో ఋణపడి ఉన్నాము.ఆ అందరి ఋణం ఎలా తీర్చుకోవాలి? దేవ ఋణం, ఋషి ఋణం, మాత్రు పితృ, గురు, రుణాలు తీర్చునట్టి అత్యంత ప్రాధాన్యత గలది. శ్రీ ఋణ విమోచన ఈ గణపతి హోమం వలన అప్పుల

బాధ తగ్గుటకు ధన యోగం సిద్ధించేందుకు ఈ ఋణ విమోచన గణపతి హోమం ఎంతో మేలు కలిగించును. బిల్వ పత్రాలతో ఈ హోమం జరుగును. అదియును 11 ఆకులు గల ప్రత్యేక ఏకాదశ బిల్వాలతో 108 సార్లు, మంత్ర జపంతో జరిగే ఈ హోమం జన్మలో ఒక్కసారి దర్శించినా ధన్యులగుదురు. మాతృ, పితృ, గురు, దేవత రుణాల నుంచి విమోచనము చేయునవి ఏకాదశ (11) 11 ఆకులు గల ప్రత్యేక బిల్వ పత్రము. కలి యుగంలో rare గ దొరుకును. శ్రీ గణేశ నవరాత్రులలో 6 వ దినంలో ఈ పత్రాలతో హోమం చేస్తే మనకే తెలియక ఉన్న ఎన్నో జన్మ జన్మల రుణాల నుంచి పరిహారం కలుగును. బిల్వ పత్రములతో చేయుట వలన ధన యోగం కల్గును.

7. <u>శ్రీ విఘ్నేశ్వర గణపతి హోమము</u> – 7 వ దినము:

కొందరి జీవితాలలో, ఆటంకాలకు, అంతే లేదా అన్నట్లుంది. నిత్య జీవితంలో, ఎదురయ్యే సమస్త ఆటంకాల నివారణకై, వ్యాపారములు, గొప్ప ఆశయాలు నెరవేర్చుకొనుటకు, సకల దోషాల నివృత్తికి, సకల బాధా పరిహారార్థము శ్రీ మహా విఘ్నేశ్వర గణపతి పూజ, హోమము, 1001 మోదుకల తో ప్రతి రోజూ జరిగినట్లే హోమం జరుగును. లాజలు తో హోమము జరుగుట వలన, అపార శక్తి, కీర్తి ప్రతిష్టలు కల్గును.సకల ఆటంకాలు నశించి కీర్తి యోగము, ధన యోగము కలుగును. ఆటంకాలు, దోషాలు పరిహారముమగును. లాజలు అనగా (వడ్లు తో చేయబడిన వారి పేలాలు) వేదములకు నిలయమైనవాడు.

దారిద్ర్యం తో బాధపడే వారి ఆర్తిని పోగొట్టువాడు. పరమేశ్వరుని గారాల పుత్రుడు. రాక్షసుల గర్వము అనుచువాడు. శ్రీ విఘ్నేశ్వర గణపతి ని శ్రీ విఘ్న రాజ గణపతిని యు అంటారు. సర్వ ప్రతి బంధకములు తొలగించి, సమస్త భాధలు, బంధనములు, కష్టముల నుండి విమోచనము ప్రసాదించును. ఈ నవరాత్రులలో 7 వ దినము చాలా ప్రాధాన్యత గల దినము. ఈ దినము గణేశ ఆరాధన, సకల దిగ్విజయములను ప్రసాదించును.

8. 8 వ దినము – <u>శ్రీ విజయ గణపతి హోమము</u>:

తనకు మరియొక నాయకుడు లేని ఏకైక నాయకుడు – వినాయకుడు. తనను పూజించిన వారి సకల అశుభములను, అతి శీ గ్రముగా నశింప చేయువాడు శ్రీ విజయ గణపతి. ఈ నామం స్మరిస్తే చాలు భక్తుల అపజయము లన్నియు పారిపోవును.కృపకు, క్షమకు నిలయమైన శ్రీ విజయ గణపతి హోమము 8 వ దినము అష్ట దారిద్ర్య, నాశనమును చేయును. నాశ రహితుడు, యోగులకు ధ్యానము నందు విజయ సిద్ధి యోగమును ప్రసాదించువాడు. జీవితంలో గొప్ప ఆశయాలు, పెద్దలక్ష్యములు నేరవేరుటకు, సర్వ కార్యములందు, విజయము లను సాధించుటకు, ఆ విజయ గణపతి హోమం సంకల్పము అద్భుత కార్య సిద్ధిని ప్రసాదించును. దీనిని అష్ట ద్రవ్యములతో చేయుదురు.అష్ట ద్రవ్యములనగా

1. అటుకులు 2. తేనే 3. బెల్లం 4. ఆవు పాలు 5. ఆవు నేయి 6. అరటి పండ్లు 7. (నాన బెట్టిన బియ్యం దంచిన పిండిని) సత్తు పిండి 8. చెరుకు ముక్కలు. ఇవన్నీ కలపి చేసే హోమం అష్ట ద్రవ్య హోమం. దీని వలన విజయ సిద్ధి యోగము కలుగును. తన భక్తుల సర్వ కార్యములందు, గణేశుడు, దిగ్విజయ యోగము ప్రసాదించును.

9. <u>శ్రీ మహా సిద్ధి గణపతి</u> – 9 వ రోజున: ఏ శుభ కార్యం తలపెట్టినా అది విఘ్నేశ్వర పూజతో ప్రార్ధనతో మొదలు పెట్టబడుతుంది. అలాగా చేయుట వలన తలపెట్టిన సర్వ విఘ్నాలను తొలగించి తన భక్తుల సర్వ కార్యములను సఫలం చేసే దయార్ద్ర హృదయం గల దేవ దేవుడు శ్రీ మహా "సిద్ధి గణపతి". కేవలము "సిద్ధి గణపతి" కాదు, "శ్రీ మహా సిద్ధి" గణపతి. సర్వ కళలను తనలో ఇదుడ్చుకొన్న రూపం శ్రీ మహా సిద్ధి గణపతి రూపము.

సర్వ కార్యములందు పరిపూర్ణత్వము కలుగుటకు, తలచిన సర్వ కార్యములు పూర్తి చేయుట సిద్ధి యోగము. ఈ రూపమున శ్రీ గణపతిని పూజించి ఎవరు శ్రీ గణపతికి హోమమును, వెలగ పండ్ల గుజ్జుతోను, బిల్వ పత్రములతొనూ హోమము చేయుదురో, వారికి శ్రీ మహా సిద్ధి గణపతి, సత్వరమే సిద్ధి యోగమును ప్రసాదించి, సర్వ కార్య సిద్ధి ని అనుగ్రహించును. ఆ సురేశ్వరుడు, నిదీశ్వరుడు,

గజేశ్వరుడు ప్రమద గణేశ్వరుడు, పరాత్పరుడు, పర బ్రహ్మము, పరాత్పరుడైన శ్రీ గణే శ్వరుని ప్రాతః కాలమున ప్రతి నిత్యము ఎవరు పూజింతురో, ఎవరు సేవింతురో, ధ్యానింతురో వారికి సంపూర్ణ పాప రాహిత్యము కలుగును.వారికి యోగ్య మైన లలిత కళలను (all arts) యోగ్య సంతతిని, పూర్ణాయువును, అష్టైశ్వర్యా భోగ భాగ్యములు శ్రీ మహా సిద్ధి గణపతి ప్రసాదించును.

10. <u>శ్రీ మహా లక్ష్మి గణపతి</u> – చివరి 10 వ రోజు :

దైవ ప్రియత్వములు ఏవి అని ప్రశ్నకు, సమాధానంగా,

1. సూర్యుడు – నమస్కార ప్రియుడు
2. విష్ణుడు – అలంకార ప్రియుడు
3. శివుడు – అభిషేక, స్తోత్ర ప్రియుడు. అయితే,
4. గణపతి – తర్పణ ప్రియుడు

ఏ శ్రీ మహా లక్ష్మి గణపతి దేవుని అనుగ్రహం వలన ధర్మార్థ కామ్యాలు అత్యంత సులభంగా లభించునో, షోడశ కళాత్మకుడైన శ్రీ మహా లక్ష్మి గణపతి, హోమం. ఈ దినం పౌర్ణమి, అద్భుతమైన విఘ్న రాజు యొక్క స్తోత్రం

శ్లో|		ఓం గణేశం ప్రమదాధీశం

నిర్గుణం, సగుణం విభుం

యోగినోయత్పదం యాంతి,

తం గౌరీ నందనం భజే ||		అని స్తుతించినచో భక్తుల "భక్తి అమృత ధారలతో పరశులైన శ్రీ మహా లక్ష్మి గణేశుడు అపార మహాదైశ్వ ర్య ప్రాప్తిని, అనుగ్రహించును. ఈ దినం 1001 తామర పువ్వులు , 1001 మోదుకలతో శ్రీ మహా లక్ష్మి గణేశ హోమము జరుగును. దీని వలన శ్రీ మహా లక్ష్మి యోగము సిద్ధించును. శ్రీ లక్ష్మి గణపతి దయ వలన శ్రీ మహాలక్ష్మి దేవి ధన లక్ష్మి యోగము సిద్ధించును. శ్రీ గణపతి నవరాత్రులలో ఈ హోమము తో కార్యక్రమములు సంపూర్ణముగా పరి సమాప్తి అగును.

## <u>నమామి శ్రీ విఘ్నేశ్వర పాద పంకజం</u>

శ్లో|		"గజాననం భూత గణాది సేవితం

కపిత్థ జంబూ ఫల సార భక్షణం,

ఉమా సుతం శోక వినాశ కారకం,

నమామి విఘ్నేశ్వర పదా పంకజం"

విఘ్నాలను తొలగించి, శుభములను కలిగించు శుభ దాయకుడు గణపతి. సర్వ కార్యారంభములలో, సకల శుభ కార్యములలో, శ్రీ

విఘ్నేశ్వరునికే ప్రప్రథమ స్థానము. తన బొజ్జ నిండా ఎన్నో విశిష్ట విషయాలు దాచుకున్న శ్రేష్ఠ ప్రధమ వందనీయుడు గణపతి. ఈ సకల చరాచర సృష్టిలో, గణేశ తత్త్వం నిండి ఉండనిది అంటూ ఏదీ లేనే లేదు. ఆ గణేశుడు, బ్రహ్మ, విష్ణువు, ఈశ్వరుడు, సిద్ధినీ, బుద్ధినీ ప్రసాదించు వాడు. ఓంకారము ఆ గణేశుడే. ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్నీ శక్తినీ భక్తినీ అనుగ్రహించువాడు శ్రీ గణేశుడే. అటువంటి శ్రీ గణేశుని రూపం వెనుక ఉన్న తత్త్వం తెలుసుకోవటం అత్యంతవశ్యకము.

శ్లో|     ఓం గణాధిప నమస్తేస్తు ఉమాపుత్రా అఘునాశన

     వినాయక ఈశతనయ సర్వ సిద్ధి ప్రదాయక||

## సర్వ కళలూ తనలో గల స్వరూపం శ్రీ గణేశ స్వరూపం :

1. ఓం కారానికి – (గుర్తుగా)చిహ్నము – శ్రీ వినాయకుని తొండము
2. ఏనుగు తల – యోగానికీ, జ్ఞానానికీ చిహ్నము
3. వినాయకుని – మనిషి శరీరము – మాయకు, ప్రకృతికి
4. వినాయకుని చేతిలో పరశువు – అజ్ఞానాన్ని ఖండించే చిహ్నము
5. మరొక చేతిలో పాశము – విఘ్నాలు కట్టి అవతల పారవేయు సాధనము
6. విరిగిన దంతము – త్యాగానికి చిహ్నము
7. మాల – జ్ఞాన సముపార్జన

8. పెద్ద చెవులు – భక్తుల మొక్కులు వినే కరుణామయుడు

9. పొట్టపై నాగ బంధము – శక్తికీ, కుండలినికి సంకేతము

10. ఎలుక వాహనము – ఉత్తమ జ్ఞానికి, జీవులందరి పట్ల సమభావము, ఆదరణ ఉండాలని సంకేతము.

శ్లో| ఉత్తమం గణనాధాస్య వ్రతం సంపత్కరం శుభం|

భక్తా భీష్ట ప్రదం, తస్మాత్ ధ్యాయేత్ తం విఘ్న నాయకం|

శ్లో| ఎకైదంతైక వదన తదా మూషకవాహన|

కుమార గురవే తుభ్యం అర్పయామి సుమాంజలిం|

శ్లో| తత్ పురుషాయ విద్మహే, వక్రతుండాయ ధీమహీ,

తన్నో దంతిః ప్రచోదయాత్ "

"సతతం నమామి తం వినాయకం"

11. శ్రీ గణేశుని ఏకదంతం – అన్నింటి కన్నా వివేకం శ్రేష్టమైనదని, ఏకత్వానికి ప్రతీకగ నిలచి ఉండేది.ఏకదంతము.

12. పెద్ద బొజ్జ – అనేక శుభాల కోట్లను తన పొట్టలో దాచుకొని, వానిని భక్తులకు ప్రసాదించునని అర్ధము. వేద విజ్ఞాన భండాగారమంతా ఆ పొట్టలోనే ఉన్నది. శ్రీ గణేశుని ఆరాధించేవారికి, వేద విజ్ఞానం ప్రసారించును.

13. శ్రీ గణేశుని చేతిలో “మోదకం”: ఈ మోదకము తుష్టిని, పుష్టిని ఇచ్చే ఆహారము.ఇది ఒక అద్భుత సందేశ మిస్తున్నది. మానవుడు, ఎంత వరకు ఆహారం శరీరానికి అవసరమో అంత వరకే తినాలి. ఎక్కువ గానీ, తక్కువ గానీ తినరాదని, అవసరమైనంత వరకు సంతృప్తిగా తినమని సందేశ మిస్తున్నది. మోదుకలు ఇచ్చేంత “సకారత్మకమైన (positive thoughts)భావాలు మరే ఆహారము అంత గొప్ప స్థాయిలో ఇవ్వలేవట. చాలా ఉత్తమోత్తమైన ఆలోచనలు, ప్రసాదించు ప్రసాదము “మోదుకలు”. శ్రీ విఘ్నేశ్వరుడు, కేవలం ఆటంకాలు తొలగించేవాడు మాత్రమే కాదు, పదునైన బుద్ధి వైభవాన్ని ఔన్నత్యాన్ని, ఏకాగ్రతను, ఇవియు ప్రసాదించి,జ్ఞాన శక్తి నిచ్చి, దాని ద్వారా మోక్ష కారకుడు శ్రీ విఘ్న రాజ గణపతి.

14. పొడవైన తొండము – దీర్ఘ కాలిక ప్రణాలికలు రచించి ఆచరించాలని సంకేతంగా ఉండగ

15. చిన్న కళ్ళు – ఏకాగ్రత సాధనకు

16. కుంభ స్తలం – జీవిత ఔన్నత్యానికీ సంకేతంగాను

17. ‘విఘ్న రాజ’ – అంటే, మానసిక అధైర్యమే ‘విఘ్నం’. దానిని తొలగించి,ఆత్మ విశ్వాసాన్ని చైతన్య పరచే శివ శక్తి స్వరూపమే, వినాయకుని విఘ్న రాజత్వం.

18. శ్రీ గణపతి – బ్రహ్మ విద్యాది దేవుడు.శ్రీ గణపతిని స్మరిస్తే వారికి బ్రహ్మ జ్ఞాన సిద్ధిని ప్రసాదించే దయార్ద్ర హృదయుడు.

## శ్రీ శివ పురాణంలో మరొక విఘ్నేశ్వరుని కథ :

కైలాసంలో ఒకనాడు, జయ, విజయ అనే చెలికత్తెలు శ్రీ పార్వతి దేవితో, "మాతా, పరమశివునికి ప్రమద గణములున్నవి. అవి ఎంతైనా మనవి కావు కదా; కనుక మా అందరికీ అనుకూలంగా తమకు వినయ విధేయతలు కలిగి, ఉండే ఒక గణమును సృష్టించు జగన్మాతా అని కోరారు.అపుడు శ్రీ పార్వతి దేవి, శంకర భగవానుని మనసులో మిక్కిలిగా, తలచుకొంటూ, తన శరీరానికి నలుగు పిండి,పసుపు, కలిపి పూసుకుంటూ, అందులో మిగిలిన, ఒక చిన్న ముద్దను తీసుకుని,శివ రూపం మదిలో భావిస్తూ, ఒక చిన్న బాలుని బొమ్మ చేసి, ఆ బొమ్మలో ప్రాణ శక్తిని నింపినది. ఆ బొమ్మకు, వెంటనే ప్రాణం వచ్చింది. "అమ్మా" అంటూ ఒక బాలుడు వచ్చి, పార్వతి మాత ఒడిలో కూర్చున్నాడు శ్రీ పార్వతి మాతకి ఆ బాలుని చూడగనే, ఆమె హృదయంలో మాతృ ప్రేమ ఉప్పొంగినది. ఆ బాలుని పదే పదే ముద్దాడి మురిసి పోయింది. అతనికి, మోదకలు, లడ్డులు ఇవ్వగా, బాలుడు, వానిని ప్రీతిగా ఆరగించాడు. అపుడు పార్వతి దేవి, 'కుమారా, ఇంకను కొన్ని లడ్డులు, మోదకములు ఇచ్చెదను. వీనిని తింటూ ఈ గుమ్మం ముందే కూర్చొని ఉండుము. ఈ లోపల నేను స్నానం ఆచరించి వచ్చెదను.

ఎటువంటి స్తితిలో ఎవరినీ, నా అనుమతి లేనిదే లోనికి రానివ్వకుము." అని చెప్పి లోనికి వెళ్ళినది. ఆ బాలుడు, ఒక పళ్లిరములో ఉన్న మోదుకములు, లడ్డులు ఆరగిస్తూ, ఆ ద్వారం వద్ద,అటు ఇటు తిరుగుతూ కాపలా కాయుచుండెను. ఇంతలో శ్రీ పరమేశ్వరులు లోనికి వెళ్ళ భోగా, ఈ బాలుడు నిరోధించెను. 'నాతో యుద్ధం చేయి,నన్ను జయించగలిగితే తప్ప, మీరు లోనికి వెళ్ళటం అసంభవం. ఇది మా మాత ఆజ్ఞ. అని బాలుడు పరమేశ్వరునితో పలికెను. వారిద్దరిమధ్య పెద్ద యుద్ధం సాగింది. ఆ యుద్ధంలో, బాలుని తలను, శివుని త్రిశూలం, ఖండించి ఎక్కడో దూరంగా పడవేయగా,ఇది తెలిసి పార్వతి మిక్కిలి విషాదము నొందినది. అపుడు పార్వతి దుఃఖం దర్శించలేని పరమేశ్వరులు, ఒక ఏనుగు తల తెచ్చి, ఈ బాలుని మొండెమునకు సరియోజనం (అంటించబడినది) చేయ బడినది. అపుడు, ఆ బాలుడు మరలా, సజీవుదయ్యాడు. ఈ బాలుడు ఎరుపు పసుపు మిళితమైన రంగుతో మిక్కిలి ప్రసన్నత గల వదనం తో ఉండగా తేజోమయ శరీరం గల ఆ బాలుని చూసి, శ్రీ పార్వతి దేవి బాలుడు సజీవుడైనందుకు, ఎంతో సంతోషించినది.

"కుమారా, ఇంత చిన్న వాడివి,నీకు ఇన్ని కష్టాలా? అని ఎత్తుకొని ముద్దాడినది. "ఇక నుంచి నీకు ఒక వరం ఇస్తున్నాను."ఈ క్షణం నుండి నీవు 3 కోట్ల దేవతల చేత అగ్ర పూజలు అందుకుంటావు. ఎవరు నిన్ను నిత్యం శ్రద్ధతో పూజిస్తారో వారికి, "సకల సిద్దులు, నీ రక్షణ ప్రాప్తిస్తుంది. వారి సకల విఘ్నాలు తొలగించే శక్తిని నీకు ప్రసాదిస్తున్నాను. అంటూ శ్రీ పార్వతి దేవి, గణేశుని, తన

ఒడిలో ఉంచుకున్నది. అలా పరాశక్తి, శ్రీ గణేశునికి అనేక శక్తులు ప్రసాదించినది.పరమేశ్వరు సైతము, బాలుని, త్రిమూర్తుల కంటే ముందుగా “ప్రప్రధమ పూజ” జరగాలని ఆదేశించారు.అప్పుడు ముక్కోటి దేవతలు శ్రీ గణేశునికి ప్రప్రధమ పూజలు ఆచరించారు.ఆనాటి నుండి, ఈనాటి వరకు శ్రీ గణేశ పూజలు అలాగే కొనసాగుచున్నది.

శ్రీ గణేశ నవరాత్రుల సందర్భంగా, భక్తులందరికీ శుభాకాంక్షలు అంద చేయుచూ, శ్రీ గణపతిని శరణాగతి ని వేడితే, యావత్ ప్రజానీకానికి మరింత సంపన్నమైన, ఆరోగ్యకరమైన, అర్ధవంతమైన, ఆహ్లాదకర మైన జీవితం అందరికీ ప్రసాదించవలేనని, ప్రతి ఒక్కరి మానవ జన్మకి, అర్ధం, పరమార్ధం, సార్ధకత కలుగచేయాలని వేడుకుంటూ, ఓం శాంతిః శాంతిః శాంతిః.

శ్రీ మణిద్వీప మహా సంస్థానము
త్రిశక్తి శ్రీ చక్ర పీటము,
శ్రీ పెనుశిల క్షేత్రము,
దక్షిణ భారత దేశం.